
# వయసు చెడ్డది



వయసు పెద్దదంటే నేను మరీ వయసులో ఉన్నవాడి ననుకోకండి.

నాకు నాలుగో పడి కూడా తొందరలో మీద పడబోతూంది. భార్య, నలుగురు పిల్లలూ, కుటుంబ బాధ్యతగా ఉన్నారు.

కాని మనసు అదుపులో ఉండక పోవడం వయసు లక్షణమే నంటే, నేను వయసులో ఉన్నట్టే మనసులో ఉన్న మాట బయటకు అనేసే విషయం తగ్గని వయసు మరి. సిగ్గు పడి లాభం లేదు. అది అంతే.

భ్రమరాంబని అంత మాట అన్నందుకు ఈ వయసులో వెనక్కు తిరిగి చూసుకుంటే కొంతబాధా, కొంత సిగ్గూ కలుగుతుంది. అంటే ఆ మాట అన్నప్పటికీ ఇప్పటికీ నా వయసులో ఎంతో తేడా లేదు. కొద్ది వారాలు మాత్రమే.

చావు దగ్గర పడుతూంది అనుకున్నప్పుడు కించిత్ వైరాగ్యం ఏర్పడడం సహజం. సాదా మనిషిలా పుట్టిన వాడిని—చావవలసిన స్థితే వస్తే సాదా మనిషి గానే చచ్చిపోవాలనుకున్నాను.

జనరల్ వార్డులోనే చేరుతా నన్నాను.

...కి అదే ఈ నిశ్చయానికి చాలా కారణా...మ్.

స్పెషల్ వార్డులో బెడ్ దొరకడం ఆలస్యమవచ్చు— ...కిటకిట లాడుతూ ఉంటాయి ధనవంతుల ...నికి వచ్చిన పరిశీలకే స్పెషల్‌వార్డు గదులు. నేను అంత ధనవంతుణ్ణి కాదు.

రెండోది జనరల్ వార్డులో డాక్టర్లు స్పెషల్ వార్డులో కంటే పేషెంట్లకు అందుబాటులో ఉంటారు.

జనరల్ వార్డులో బెడ్‌కి పైసా ఇవ్వక్కర్లా. నడ్డించే వాడు మని వాడైతే చివరి సంక్షిప్తో ...పోయినా నానుడి ఉండనే ఉంది.

ఆపరేషన్ ముందు రోజు సాయంకాలం ఒక సారి అలా వెళ్ళి బెడ్ చూసుకు వద్దామని ఒక అవున్ సర్జన్‌తో వార్డుకు వెళ్ళాను. అతను సిస్టర్‌ను కనుక్కున్నాడు. "నంబర్ థర్టీన్" అంది ఆవిడ నా వంక చూస్తూ.

పదమూడు సంఖ్య వినగానే కొంచెం అదోలా

చర్మవ్యాధులకు



అతి గాఢంగా పనిచేసే
అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

చర్మవ్యాధులకు ఉపయోగపడే సాధారణ ఆయింట మెంట్లు ఎక్కువగా చర్మం లోపలకు ప్రవేశించలేవు. కాని అమోఘమైన చర్మరోగ నివారణ ఔషధాలు విశిష్టంగా చేరిఉండటంచేత అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంటు మాత్రము లోపలకు ప్రవేశిస్తుంది. సాధారణ చర్మవ్యాధులను అతి శీఘ్రంగా నిర్మూలించి చర్మాన్ని పూర్వస్థితికి తెచ్చి సహజంగాను ఆరోగ్యవంతంగాను ఉంచుతుంది.

అమృతాంజన్-డెర్మల్ ఆయింట్‌మెంట్ తామర, గజ్జి, దురద ఇతర చర్మ రోగాలకు ఆదర్శమైన నివారిణి.

నేదే ఒకటి కొనండి!




అమృతాంజన్ లిమిటెడ్ 14/15 లజ్ చర్చిరోడ్డు, మద్రాసు 600 004

SAA/AM/1906 R TEL

అయింది. అప్పటికే నాకు బి. పి. ఉండటంవల్ల దాని కంటె కొంచెంఎక్కువ పుంటవేవిన్నాను. మూఢనమ్మకాలు ఆనే భయాలు ఉండనే ఉన్నయ్. దానికితోడు పాశ్చాత్య విద్యా వ్యాసంగం వల్ల అప్రాచ్య భయాలూ సంక్రమించాయి. విద్యుత్ కింద మంచి మనుషుల పోవటం, పదమూడంటే భయం—ఇత్యాది విషయాలు.

బెడ్ నంబర్ మార్పించుకోవాలనుకున్నాను. అది ఎలా సాధ్యపడుతుందో తరువాత హౌస్ సర్జన్‌తో డిస్కస్ చెయ్యాలనుకుని వార్డులోకి వెళ్ళాను.

పీలం (స్క్రీన్స్) వెనకాల నా బెడ్ పక్క ఒక కుర్రాణ్ణి చూశాను. వైద్య విద్యార్థిట. అంతే— వెంటనే వెళ్ళి సన్నవేసు పరిచయం చేసుకోవడం, నా కంప్లెయింటు అతనికి చెప్పడం, అతని కేస్ షీటు తిరగేసి రావడం అన్నీ పది నిమిషాలలో జరిగిపోయాయి. కూడా హౌస్ సర్జన్‌ను తీసుకు వెళ్ళడం చాలా ఉపయోగించిందనుకున్నాను. మొదటి పది నిమిషాల్లోనే వైద్య విద్యార్థి వై. వి. నాకు స్నేహితుడై పోయాడు.

మరునాటి రోజు నాకు ఆపరేషన్ రోజు.

వీలునామా రాసినంత పనిచేసి—అంటే వీలునామా రాశానని కాదు—వీలు రాయడం దౌర్భాగ్యం లాంటిదనే నమ్మకంతో డైరీలో రాయాల్సిన విషయాలూ, ఆస్తి వివరాలూ, రావలసినవీ, ఏ బ్యాంకులో ఏమున్నదీ రాసి, ఒక వేళ జరగకూడనిది జరిగితే కుటుంబానికి ఉండే ఆదాయ వేజా ఏమిటో ఉజ్జాయింపుగా వేసి తృప్తిగా నిట్టూర్చి మరీ ఆస్పత్రికొచ్చాను.

'చిన్న ఆపరేషనేగా ... వచ్చేస్తానులే' అని శ్రీమతికి చెప్పి, పిల్లలందరినీ అదే కడసారి చూపేమో అని ఒక సారి మనసారా చూసి మరీ వచ్చాను.

కొంత వైరాగ్యం అలవాటు అనుకుంటేనప్పు ఆపరేషన్ టేబిల్ ఎక్కడం అసాధ్యం. చచ్చిపోవడమంటే, ఓటమిని అంగీకరించడమన్నమాట. వయసు మీద పడుతున్న కొద్దీ ఓటమిని అంగీకరించడం అవహాస్యం పాలవడం లాంటి దన్న నమ్మకం. చావంటే భయం వేసే వయసు గిరిలోకి వచ్చాను.

భయం కలిగించే వాడూ, భయాన్ని నాశనం చేసేవాడూ భగవంతుడే నని, విష్ణు సహస్రనామంలో నామాలని ఉదహరిస్తూ మిత్రుడు రాసిన ఉత్తరం జ్ఞాపకం వచ్చింది.

జీవితం, ఆలోచన ఆగిపోతుందన్న భయం ఎప్పుడు పోయిందో, భయం ఏమయిందో.

ఆపరేషన్ చేస్తున్నంత సేపూ గొంతు తడి ఆరిపోతున్నా మాట్లాడుతూనే ఉన్నా—జనరల్ ఎనెస్తీషియా ఇవ్వకూడదా అని అడిగా మిత్రుడి మిత్రుణ్ణి. నవ్వేసి "యూ లీవ్ ఇట్ టు మీ" అనగలిగాడు— అంతే. జనరల్ కంటె స్పైనల్ ఇవ్వడమే ఒక విధంగా మంచిదని తరవాత చెప్పాడు. ఎంతవరకూ వచ్చిందని సర్జన్‌తో మాట్లాడుతూ బి. పి. ఆందోళన కలిగిస్తుందో అని ఎనెస్తెటిస్ట్‌ని అడుగుతున్నా. 'డోన్ట్ బీ సైలెంట్. ప్లీజ్ బీ టాకింగ్" అన్నా.

వాళ్ళు లోపల ఏమనుకునా రో తెలియదు కాని ఒక అమ్మాయి ప్రారంభించింది, ఎప్పేల కంటె షార్ట్ నోట్స్ బాగా రాశానని. ఎసిస్ట్ చేస్తున్న

ఏ. ఏ. బి. రామారావు

హౌస్ సర్జన్ అయి ఉండవచ్చు. "వేలాది పేపర్లు వేశాం, లక్షలు—పోనీ వేలే అనుకోండి—పేపర్లు వేసి దిద్దాను. ఎస్సేల కంటె షార్ట్ నోట్సులంకే ఎక్కువ మార్కులు వచ్చే అవకాశం ఉంది." నా ఎలిమెంటు లోకి వచ్చేశాను.

వెనక్కి తిరిగి చూసుకుంటే, భయం ఎప్పుడు, ఏ క్షణాన, ఎలా పోయిందో ఆశ్చర్యంగా ఉంటుంది.

ఆపరేషన్ అయిన ఆరు గంటల్లో మంచం దిగి మెల్లగా వరండా మీదకు వెళ్ళగలిగాను.

సాయంకాలం ఇంజక్షన్ ఇవ్వడానికి ఒక అమ్మాయి వచ్చింది. ఆవిడ పేరు నాకు తెలియదు. పాతికేళ్ళ

## దీపం వెలిగించండి

దీపం వెలిగించండి
మణిదీపం వెలిగించండి
కోపం తొలగించండి
తిమిరశాపం తొలగించండి—

గాలివీచని చోటులో
మనిషి యెడద గూటిలో
స్నేహ భరిత ప్రమిదలో
స్వేచ్ఛా పథవర్తి నిలిపి —
సర్వదేశవాసులకు
స్వాతంత్ర్యం స్వర్గమనే
దివ్యకాంతి దీపకళిక
ఏ తరాని కారిపోని—
ప్రజాహితమైన దిక్కు
పయనించే హక్కు నాపు
నిరంకుశపు తిమిరాలను
తరిమే దివిటీల నెత్తి—
ఇరుగు పొరుగు ఇండ్లలో
ఇరుల విరిచినట్టి జనత
వాతాయనముల వెలిగే
జ్యోతి యెదో తెచ్చుకొని
దీపం వెలిగించండి
మణిదీపం వెలిగించండి
కోపం తొలగించండి
తిమిరశాపం తొలగించండి

—కాటూరి విజయ సారథి

వయసుంటుంది. సన్నగా, చామనచాయగా, కుదిమట్టంగా ఉంది. కళ్ళు మాత్రం మిలమిల మెరుస్తూ దేనినో వెదుకుతున్నట్టున్నాయి.

నా కేస్ షీటు తిరగేసింది.

"ఆ కేస్ షీటు ఎవరు రాశారో . . . కొన్ని విషయాలు. . ." నవ్వుతూ ప్రారంభించాను.

"కొన్ని విషయాలు..." తల మీది నెత్తి మొహం ప్రశ్నార్థకంగా చిట్లించింది.

"ఫర్ ఎగ్జాంపుల్ ఐ స్మోక్. . . దెన్ నా. . . . డిస్ ఫీంగ్. . . యూనీ లేటరల్. . . యూనో . . . నాలుగేళ్ళ నుంచి ఉన్నట్టు రాశారు. నాకు తెలిసి ఆరు నెల్లయిందంతే. . ."

ఆవిడను సంభాషణలో దించాలని ప్రయత్నం, పక్క 'వై. వి'. నాతో చనువుగా ఉండడం. ఫర్ ఎగ్జాంపుల్ నా బెడ్ మీద కూచోడం లాంటివి—ఆవిడ చూసింది. నా వృత్తి వివరాలు కేస్ షీటు మీదకు రాకుండా తగిన జాగ్రత్త తీసుకున్నాను.

కేస్ షీట్ వదిలేసి, "ఆపరేషన్ నోట్సు రాయాలి" అంటూ వెళ్ళి ఒక ట్రేలో ఒక అరడజను సిరింజెస్ లోడ్ చేసి తీసుకొచ్చి నా బెడ్ మీద పెట్టింది.

"ఏ చేతికి తీసుకుంటారు?"

కుడి జబ్బ అందించాను.

"చెయ్యి బిగపెట్టకండి. . ."

"సారీ. రిలాక్స్ చేసే ఉంచాను. . ."

"అది మీకు తెలియదండీ. డాక్టర్లం మాకు తెలుస్తుంది. . ." "శరీరంలోని రక్తమంతటినీ ఒక క్షణం పాటు నా గుండె నా ముఖంలోకి పంపు చేసి ఉంటుంది. ఒక లిప్తలో ఆవిడ మళ్ళీ అంది: " 'ష్' అంటే కళ్ళు మూసేస్తారు చూశారా. ఖచ్చితంగా అదే రియాక్షన్ అది."

నేను మౌనం వహించాను. అదే నా అతి కష్టంతో.

ఇన్‌వలంటరీ అయితే సన్న బిగించ వద్దని ఎలా అంది . ఆమె కొంత స్ట్రెయిన్ కొట్టబోయిందని విశదమవుతుంది. మరి నేను ఏమాత్రం ప్రవోక్ చెయ్యకుండా ఎందుకిలా రియాక్టయింది?

సాధారణంగా ఆడపిల్లల దగ్గర చాలా జాగ్రత్త అయిన వాడిగా పేరు తెచ్చుకున్న వాడిని. కాలేజీలో ఇలాంటి అమ్మాయిలు నా కళ్ళ ముందునుంచి కొన్ని వేల మంది వెళ్ళారు.

"ఆవిడ అంతేలెండి. కొంచెం నట్ లాటి."

'వై. వి.' చెప్పాడు జరిగిన దంతా ఒక కంట గమనిస్తున్నాడు కాబట్టి, నే నేమీ అనకుండానే.

అతనే చెప్పాడు—ఆవిడ పేరు కనకదుర్గని. కాని ఫర్ సమ్ రీజన్ ఆవిడని భ్రమరం అని పిలవడం రివాజు. ఆపరేషన్ నోట్స్ కేస్ షీట్‌లో వాళ్ళు రాశాక చూశాను. షార్ట్ నోట్సు గురించి మాట్లాడిన ఆవిడ ఈవిడే. నా ఆపరేషన్‌లో ఎసిస్ట్ చేసింది కనకదుర్గే.

నలుగురైదుగురు విద్యార్థుల నుంచి భ్రమరం గురించి కాలేజీలో తెలిసిన విషయాలు ఎలిసిట్ చేసేశాను.

ఆమె కులంతో ఐ యామ్ నాట్ ఇంటరెస్టెడ్

ఐయామ్ ఇంటరెస్టెడ్ ఓన్లీ ఇన్ హెర్ సెక్స్.

నేను తెలుసుకున్న పాటిలో ఎంత నిజమో, ఎంత అబద్ధమో నాకు తెలీదు. ఊహాగానాల గురించి ఆయన అనుకునేవి, నిజమూ ఒకటే అని తేలుతుందని గ్యారంటీ లేదు. అయినా ఆరేడేళ్ళ సాహచర్యంలో వైవాహిక జీవితాల్లో ఒకరి గురించి ఇంకొకరికి ఎంతయినా తెలియదంలో ఆశ్చర్యం లేదు.

వివరాలు అనవసరం కాని విషయం ఇది.

ప్రమోద్ హాస్పిటల్ పెట్టిన కొన్ని నెలల్లోనే ఇంగ్లండు వెళ్ళిపోయాడు. ఆయన వెళ్ళిన తరవాత వారానికో ఉత్తరం తప్పకుండా వచ్చేవట. కొన్ని నెలల తరవాత ఉత్తరాలు ఆగిపోయాయి. రవిడి ఇక్కడ గంగ వెర్రులెత్తి పోయిందట. ఇల్లు తీసి పందిరేసి ఇంగ్లండు వెళ్ళి కొన్ని వారాలుండి వచ్చిందట. . . ఆ తరవాత. . .



ఈ పాయింటు దగ్గర టక్కున 'వై. వి.'ని ఆపేశాను.

"నే చెబుతా. ఐ కెన్ డయోగ్నస్ ఇట్. సెక్స్ స్టార్వేషన్ సిండ్రోమ్."

పక పక నవ్వాడు 'వై.వి.'

అతనికోసం వచ్చే వాళ్ళ ఫ్రెండ్సందరికీ ఈ జోక్ చెప్పేశాడు. వాళ్ళూ పగలబడి నవ్వారు. వాళ్ళందరికీకూడా నేను స్నేహితుడి నయిపోయాను.

మీటింగా రాసినంత పని జేసి ఆస్పత్రికి వచ్చిన వాడిని, నాలో ఏమిటి ఈ మార్పు? నరకం అనుకున్న ఆస్పత్రిలో వింత ఆలోచనలు, వింత అనుభవాలు చాలా నోవెల్‌గా ఉన్నయ్.

'వై. వి.' కేస్ హిస్టరీ అంతా విని చాలా డేరింగ్‌గా నా ఒపీనియన్ చెప్పాను. కిందటికి మా గురువు గారొకరు చెప్పారు—తెలుగు దేశంలో కవీ, గాయకుడూ, వైద్యుడూ కాని వాడెవడూ ఉండడని. కాని నాకు మెడికల్ బుక్స్ పిచ్చి అని చెప్పి, అతన్ని భోజనం—అదే టు బిగిన్ విత్ మజ్జిగా అన్నం తినమని బలవంతం చేసి నా కారియర్‌తో గరిటెడు అన్నం మజ్జిగా ఇచ్చాను. రెండో రోజు బ్లడ్ కోసం తీసిన క్రాస్ సెక్షన్ అంతా దబ్బ కాయ స్లంబస్. వై. వి.కి నా మీద విపరీతమైన గురి కలిగింది. కడుపు నొప్పి అతను భయపడినట్టూ, వూహించినట్టూ రాకపోవడం అతనికి నా మీద ఉండే గురి ఎక్కువయేటట్టు చేసింది.

నథింగ్ సక్సీడ్స్ లైక్ ఎక్సెస్ నేను మరో మాట చెప్పా. "నిమ్మల్ని సర్జికల్ వార్డులో ఎందుకుంచారో తెలియడం లేదు. యు హావ్ షుడ్ బీ ఇన్ ది మెడికల్ వార్డ్." అంతే మరునటి రోజు ఒక పెద్ద డాక్టరు వచ్చి, 'రిఫర్ హిమ్ టు ది మెడికల్ వార్డ్' అన్నాడు.

మేం మరీ సన్నిహితులమై పోయాం. నా షేవర్‌తో అతను షేవ్ చేసుకోవడం, అతని ఎలక్ట్రో లైట్స్ రుచి కోసం నేను తాగడం—ఇద్దరం న్యూ ఇయర్స్ డే డ్యూటీ హౌస్ సర్జన్ రూములో కేక్సూ టీతో సెలబ్రేట్ చేసుకోవడం చుట్టూ వాళ్ళందరికీనీ ఆశ్చర్యాన్ని కలగజేశాయి.

అంచు భ్రమరాన్ని డిస్కస్ చేసుకుంటూ ఉండే వాళ్ళం.

నా కుట్లు విప్పే రోజు వచ్చింది.

ఒక హౌస్ సర్జన్ రౌండ్స్ మీద వచ్చి, "టుడే వి విల్ రిమూవ్ ది సూచర్స్" అన్నాడు.

"దాని కేం? సూచర్ రిమూవింగ్ సెట్సు ఉన్నాయ్. ఐ విల్ డూ ఇట్" అంది భ్రమరం.

నాకు గుండెలో దడ పుట్టింది.

భ్రమరం — సెక్స్ స్టార్వేషన్ సిండ్రోమ్‌తో కలవర పడుతూందని పరోక్షంగానే నమ్మకట్టిన ప్రణయం కొంత దీసి వేస్తున్న మాట ఆ నోటా ఈ నోటా పడి ఆమె చెవిదాకా వెళ్ళిందేమో . . . నేను చకచకా ఆలోచించేస్తున్నాను.

ఛీఫ్ సెలవులో ఉండడం, నేను ఆస్పత్రిలో చేరిన దగ్గరి నుంచి డిశ్చార్జి అయ్యే వరకూ నా స్నేహితుడి స్నేహితుడే జిఎస్ అవడం మూలాన్ని నా స్టే చాలా హాయిగా ఉండనే చెప్పాలి.

"ఎలా ఉంది?" అంటూ రౌండ్సులో పది సార్లు దగ్గిర కొచ్చి అడిగాడు మిత్రుడు.

"ఫైన్. జస్ట్ ఎ మినిట్." అతనికే వినబడే టట్లన్నాను. కాని అది అందరికీ వినబడే ఉంటుంది.

"ఏమిటి సంగతి?" తీరికగా నా దగ్గర కొచ్చాడు అంత బిజీ షెడ్యూలలోను. వెనక ఉన్న బృందం, పిజీలూ, హౌస్ సర్జన్లూ కాస్త దూరంగా ఉన్నారు.

"ఏరేం లేదు. దట్ ఉమన్ వాంట్స్ టు రిమూవ్ మై సూచర్స్. ప్లీజ్ డోన్ట్ లెట్ హర్ డూ ఇట్. ఆడ డాక్టరు చేత చేయించుకోవడానికి భయం కాదు, బిడియమూ కాదు. ఐ హావ్ మై ఓన్ రీజన్స్. . . ఆస్క్ ది పి. జీ. టు డూ ఇట్."


"ఓస్—అదా! ప్రసీద్!"

"ఐ విల్ డూ ఇట్." ఒకాయన లేచేశాడు.


'హమ్మయ్య' అనుకున్నాను.

భ్రమరాంబ వస్తూనే ఉంది. నా బెడ్ దగ్గర సైలెంట్‌గా తన పని చేసుకుంటూ వెళ్ళిపోతూంది. దగ్గరలో ఎవరితోనైనా చిన్న తగవు వేసుకుంటుం

మీ సైకిలుకు సాటిలేని ల్యాంపు అమరిక.



టిఐ మిల్లర్
డైనమో ల్యాంపు సెట్లు.



- భారీ వర్షంలోగాని, దట్టమైన మంచులోగాని ఎట్టి వాతావరణంలో నైనా నిశ్చలమైన, ప్రకాశవంతమైన వెలుగును ప్రసరింపజేయగలవు.
- వీనికి అమర్చబడిన డైనమో బాహాటమైన శక్తిని చేకూర్చగలదు. బ్యాటరీ మార్చవలసిన అవసరంలేదు.
- పూర్తిగా క్రోమియంప్లేట్ చేయబడినవి. చూపులకు నదురైనవి. దొంగిలించుట సులభసాధ్యంకాదు.

మిల్లర్ డైనమో ల్యాంపు సెట్టునే ఎన్నుకోండి. ఆయుష్కాలపర్యంతం ఎట్టి శీతోష్ణస్థితిలోను బహు చక్కగా పనిచేయగలవు.

మిల్లర్ వెలుగునిచ్చి దారిని చూపగలదు.

MILLER

టిఐ మిల్లర్ లిమిటెడ్, మద్రాసు 600 053.
(ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ఒక ఉప సంస్థ)

FDS TIM2703 TEL

దేనోసని చూస్తున్నా.

హఠాత్తుగా స్ట్రాంగ్యులేటెడ్ హెర్నియా కేసొకటి ఎమర్జన్సీ నుంచి వచ్చింది.

పేషెంటును ఆపరేషన్‌కు ప్రిపేర్ చేస్తున్నారు.

భగవంతుడు కష్టాల్లో ఉన్న మనిషిని ఆదుకోవడానికి స్వయంగా దిగి రాడు.

భ్రమరం వచ్చింది. "ఓయ్, మిస్టర్. . . ఏమిటా ఇష్టాయిని ఎవరు చెప్పరు? కొంప తీసేట్టున్నావ్. . ."

"కాటన్స్వా..." ఏమిటో గొణుక్కుంటూ కేస్ తీసుకుని వెళ్ళిపోయాడు వార్డ్ బాయ్.

"టి. వి. ఫ్లూయిడ్స్ పెట్టాలి, సిస్టర్." భ్రమరం చెప్పింది.

సిస్టర్ కుడి చేతికి డెక్స్ట్రోజ్ పెట్టింది. ఎడమ చేతి వెయిన్ దొరక లేదు.

భ్రమరం ట్రై చేస్తోంది. అయిదు నిమిషాలయింది. భ్రమరానికి చెమట పట్టింది. వెయిన్ దొరకలేదు.

పి. జీ. అటుగా ఆ పక్కనుంచి వస్తూ అక్కడో క్షణం ఆగాడు.

"లెట్ మీ ట్రై" అని అతను అంటాడనుకున్నాను. ఒక వేళ అంటే 'ఐ కెన్ డూ ఇట్' అని అతని మీద భ్రమరం విరుచుకుపడి తీరుతుంది.

సీనెలా ఉంటుందోనని ఉత్సుకతతో అటే చూస్తున్నా.

"ఫ్ యూ డోన్ట్ మైండ్, యూ ట్రై" అని భ్రమరం పీజీకి సిరింజి అందించేసింది.

నేను డిశ్చార్జి అయే రోజు ఏడు గంటలకే తయారయి పోయాను. పన్నెండయితే కాని డిశ్చార్జి కాగితాలు రావన్నారు. చుట్టుపక్కల పేషెంట్లను వదిలి వెళ్ళడంకూడా కష్టంగానే ఉంది.

ఎవరైనా వెళ్ళిపోతున్నప్పుడు నాకూ రెండు మూడు రోజుల కిందటి నుంచీ అలాగే ఉండేది.

వైద్య విద్యార్థి గుండె బాదుకున్నంత పని చేశాడు.

"నా కిక దిగులు కొట్టేస్తుంది. బాబూ. మీరూ వెళ్ళిపోతున్నారు. . . హాస్టల్‌కు వస్తుండండి."

"ఓ ఎస్ నా వాడు ఎలాగూ అక్కడే ఉన్నాడు. తప్పకుండా వస్తా. ఇంతకీ మీ రింకా ఇక్కడెందుకు హాస్టల్‌కు వెళ్ళిపోవచ్చుగా."

ఏమిటో అతను సందిగ్ధంలో పడ్డట్టనిపించింది.

భ్రమరం వచ్చింది "గుడ్ మార్నింగ్" అంటూ.

నేను వింతగా చూశాను. భ్రమరం పలకరించింది నన్ను కాదు. నా వెనక నుంచి వస్తున్న హౌస్‌సర్జన్‌ని. అతనే నా డ్రెయిన్ రిమూవ్ చేసిన అతను. నాతో చాలా ఫ్రెండ్లీగా ఉంటూ వచ్చాడు.

"నిర్మల్ని పెరిఫరల్స్‌కి వేశారట . . ."

"నిర్మల్ని?" అతను అడిగాడు.

"గైనిక్."

ఎందుకో అతను నిరుత్సాహంగా కనిపించాడు.

"మీకెలా తెలుసు?"

"నా ఫ్రెండు పోస్టింగ్ చూసింది—ఆఫీసులో"

భ్రమరం ఎటో వెళ్ళింది. ఆ హౌస్ సర్జన్ ఇంకొకరితో చెబుతున్నాడు "నన్ను పెరిఫరల్స్‌కి వేశారట. ఆ క్రేక్ భ్రమరం చెప్పింది. . ."

భ్రమరాన్ని అందరూ వెర్రి వాని కింద కట్టేశారన్నమాట.

ఎందుకని? నాలో జాలి మొదలైంది.

పెళ్ళి అయిపోయి, ఆ కారణం చేత వాళ్ళతో మిగిలిన వాళ్ళలా కలివిడిగా ఉండటం లేదనా?

ఆమె నోటి దురుసుతనం వల్లనా?

సిల్లీ మోరల్స్ కోసం. భ్రమరానికి భర్తకూ, తనకూ నేం వెళ్ళ దూరం, సముద్రం. . . మధ్య నుంచుని పాత కాలం మనిషిలా మనసు చెడగొట్టుకుంటోందనా?

ప్రేమ కోసం దిగులు పెట్టుకుని కృశ కట్టేస్తోందనా?

ఆలోచనలో పడ్డాను.

"సెక్స్ స్టార్వేషన్ సిండ్రోమ్" అనేశాను. నే పలికిన మాటేనా అది.

కాగితాలు తీసుకోవడంకూడా అయిపోయింది.

బ్యాగ్ సర్ది, కుర్రవాడికిచ్చి మరో మాటు అందరి దగ్గరా సెలవు తీసుకుంటూ భ్రమరం కోసం వెదికాను.

ఆవిడ కనపడలేదు.

మరో నెల తరవాత కె. జి. హెచ్. గేటు దగ్గర బస్ కోసం వెయిట్ చేస్తూ ఉంటే చకచకా అడుగు లేసుకుంటూ ఆస్పత్రిలో నుంచి బయటకు వస్తోంది.

"గుడ్ మార్నింగ్" అన్నా.

"హలో. వై డిడ్ యూ నాట్ కమ్. ఎస్టర్‌డే. . ."

ఏమిటేమిటో అడిగేస్తోంది భ్రమరం మరో తెల్ల కోటు చేతి మీద వేసుకున్న అమ్మాయిని. ఆమె నా వంక చూడనే లేదు.

ఇది ఆమె నా మీద తీసుకున్న ప్రతీకారమా? "ఆయామ్ సారీ" అని అనాలనిపించింది. అంటే ఆమె నా వంక చూస్తేగదా. వయస్సు వెడుతున్న వాళ్ళని చూసి జాలి కలగటం అన్న జ్ఞానోదయం అప్పటికి కాని నాకు కాలేదు.

వయసు పెద్దదే మరి.

ఇంకా ఆలోచిస్తే వయసూ పెద్దది కాదు. ఆస్పత్రిలో ఉన్నంతసేపూ వేరే పని లేక నా మెదడు సైతాను కార్ఖానా అయిందేమో.

ఏనీవే, ఐయామ్ సారీ ఫర్ భ్రమరం.